క్లుప్తంగా

'కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా'



మదనాపురం: మండలంలోని దంతనూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రావణి జమ్ములు అత్తమ్మ మిద్దె అక్కమ్మ ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బాధితులను పరామర్శించారు. కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని చెప్పారు. అజ్జకొలు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఉషన్న, అశోక్‌లను ఆయన పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన ఎండీ యూసుఫ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అన్నారం బస్‌స్టాప్‌లో బస్సులు ఆపండి

పాన్‌గల్: మండలంలోని అన్నారం గ్రామ బస్‌స్టాప్‌లో బస్సులు ఆపాలని గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. గ్రామం గుండా ప్రతినిత్యం వెళ్తున్న కొల్లాపూర్ డిపో ఆర్టీసీ బస్సులు గ్రామ బస్‌స్టాప్‌లో ఆపకపోవడంతో గ్రామస్తులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్టీసీ అధికారులు స్పందించి గ్రామ బస్‌స్టాప్‌లో బస్సులు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనిచో ఆర్టీసీ డిపో ముందు ఆందోళన నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.

ఉద్యోగం సాధించిన అభ్యర్థికి సన్మానం



గోపాల్‌పేట: మండల కేంద్రానికి చెందిన పాడువు యాదయ్య ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో పీఈటీ ఉద్యోగం సాధించాడు. దీంతో ఆదివారం ఆయనను స్థానికులు సన్మానించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ కొన్ని త్యాగాలు చేస్తేనే ఉన్నత స్థానాలకు చేరుకోగలమని చెప్పారు. సన్మానించిన వారిలో ఎద్దుల గోపాల్, కొంకి వెంకటేష్, కొమిరె వెంకటేష్, ఓంకార్, రాజు, కురుమయ్య, బాలు, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా కేంద్ర పథకాలు

వనపర్తి రూరల్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అండగా నిలుస్తున్నాయని వనపర్తి నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పెబ్బేరు బీజేపీ మండల అధ్యక్షులు నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం గుమ్మడం, అయ్యవారిపల్లిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఓబీసీ జిల్లా అధ్యక్షులు రాఘవేందర్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో దేవేందర్‌నాయుడు, నాగరాజు యాదవ్, కిరణ్‌కుమార్, నిరంజన్ పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి



కొత్తకోట రూరల్: సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో జరిగిన దాడిని నిరసిస్తూ హిందూ సంఘాలు శనివారం చేపట్టిన నిరసన ర్యాలీపై పోలీసుల లాఠీచార్జికి నిరసనగా హిందూ వాదులు, హిందూవాహిని సభ్యులు, ఆదివారం కొత్తకోటలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హిందువులు ఎంతో పవిత్రంగా పూజించే దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగ్యనగర్‌లోని పలు చోట్ల వరుసగా ఆలయాల్లో విగ్రహాలను ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీసులు నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి గోపిస్వామి, నాగరాజు, అశోక్, ప్రహ్లాద్ మాధవరెడ్డి, అమరేందర్‌రెడ్డి, చీర్ల నర్సింహ, తదితరులు ఉన్నారు.

భగవద్గీతను ప్రతి ఒక్కరూ చదవాలి

కొత్తకోట రూరల్: సృష్టిలో ప్రథమ దైవగ్రంథం భగవద్గీత అని అందుకే ప్రతి ఒక్కరూ భగవద్గీతను చదవాలని త్రైత సిద్ధాంత సేవాసమితి మండల అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక కొత్తకోట, పెబ్బేరు మండల కమిటీల ఆధ్వర్యంలో మండలంలోని నాటవెళ్లిలో ఆదివారం భగవద్గీత గ్రంథాలను ప్రజలకు పరిచయం చేశారు. కార్యక్రమంలో విజయభాస్కర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణ, జహంగీర్, భాస్కర్‌రెడ్డి, వేణు, రాములు, మాసన్న, శేఖర్‌రెడ్డి, శివ, మంజుల, పద్మ ఉన్నారు.



పెబ్బేరు సుభాస్ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్‌నాయకులు



ఖిల్లాఘనపురంలో సీఎం, మంత్రుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

రైతుల ఉసురు ఊరికేపోదు

- బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం
- మండల కేంద్రాల్లో రాస్తారోకో, ఆందోళనలు

సాక్షి, నెట్‌వర్క్: కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా సకాలంలో ఇవ్వకుండా రైతులను నట్టేట ముంచిందని, అధికారంలోకి రాకముందు రైతులకు ఎకరానికి రూ.15వేలు ఇస్తామని, రుణమాఫీ రూ.2లక్షలు ఏకకాలంలో చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని బీఆర్‌ఎస్ నాయకులు ధ్వజమెత్తారు. ఆదివారం పట్టణాల్లో, మండల కేంద్రాల్లో ప్రభుత్వం, సీఎం, మంత్రుల దిష్టిబొమ్మలు బీఆర్‌ఎస్ నాయకులు దహనం చేశారు. రాస్తారోకో, ర్యాలీలు, ఆందోళన నిర్వహించారు. వనపర్తి, శ్రీరంగాపురం, పెబ్బేర్‌లలో ధర్నా నిర్వహించి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఆత్మకూర్‌లో గాంధీచౌక్ వద్ద పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. వీపనగండ్ల, మదనాపురంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల దిష్టిబొమ్మలను దహనం చేశారు. మదనాపురంలో బీఆర్‌ఎస్ నాయకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. అమరచింతలో రాస్తారోకో నిర్వహించారు. ఖిల్లాఘనపురంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల దిష్టిబొమ్మలు దహనం చేశారు. గోపాల్‌పేటలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.



గోపాల్‌పేటలో రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



ఆత్మకూర్‌లో..



అమరచింతలో..



వీపనగండ్లలో..

వైద్య వృత్తి విలువలు కాపాడండి





వైద్యవిద్యార్థులను సన్మానిస్తున్న నాయకులు.. అఖిలను సన్మానిస్తున్న సీపీఎం నాయకులు

వనపర్తిటౌన్: వైద్యవృత్తిలో విలువలను కాపాడేందుకు యువ వైద్యవిద్య విద్యార్థులు కృషి చేయాలని ఎంఈఓలు శ్రీనివాస్‌గౌడ్, మద్దిలేటి, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్ రవిప్రసాద్, ప్రధాన కార్యదర్శి డి. కృష్ణయ్య అన్నారు. నీట్‌లో మెడికల్ సీటు సాధించిన విద్యార్థులకు టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ భవనంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వైద్యవిద్యలో సీటు వచ్చేందుకు ఎలా కష్టపడ్డారో వైద్యులుగా మెరుగైన ఆరోగ్య సమాజానికి అదే రీతిలో పాటు పడాలని, అప్పుడే ఆరోగ్యకరమైన సమాజం రూపుదిద్దుకుంటుందన్నారు. ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు గద్వాల కృష్ణ కుమారుడు శశికిరణ్‌ను ఎంఈఎఫ్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంఏ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు శంకర్‌గౌడ్, గణేష్‌కుమార్, శంకరయ్య,హమీద్, బి. వెంకటేష్, రామన్‌గౌడ్, రాజారాం ప్రకాశ్, శ్రీనివాస్‌గౌడ్, రాధాకృష్ణ, గంగన్న, రాములు, శ్రీరాం, సుజాత. ఎమ్మార్పీఎస్ గోర్ల బలరాం, కేశవులు, గంధం భగవంత్, వైద్య విద్యార్థులు జె. అఖిల్, ఎం. కృతిక, బి. వికాస్, జి. శశికిరణ్, జె. వర్షిత, అక్షయ, తరుణ్‌కుమార్, శ్రీవాత్సవ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి సన్మానం

వీపనగండ్ల: మండల కేంద్రానికి చెందిన మునిగొండ అఖిల ఇటీవల నీట్‌లో ప్రతిభ కనబర్చి ఎంబీబీఎస్‌లో సీటు సాధించడంతో సీపీఎం మండల నాయకులు హర్షం వ్యక్తం చేసి ఆమెను, తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత మండల కేంద్రానికి చెందిన రాధ ఇటీవల డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడంతో ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ఆశన్న, మురళి, వెంకటేశ్వర్లగౌడ్, శ్రీను, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆది, రామకృష్ణ, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేశారు



మాట్లాడుతున్న వేముల శ్రీనివాస్‌రెడ్డి

కొత్తకోట రూరల్: గడిచిన 10ఏళ్ల పాలనలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతు బంధు పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేసిందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారు చేసిందన్నారు. అధికారి చేపట్టిన 10నెలల కాలంలోనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాములుయాదవ్, రాములు, తదితరులు ఉన్నారు.

వృత్తి నిబద్ధతతోనే గుర్తింపు

వనపర్తిటౌన్: ఎంచుకున్న వృత్తిలో రాణించేందుకు నిబద్ధత, అంకిత భావంతోనే తగిన గుర్తింపు లభిస్తాయని రెడ్డి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు టీ నారాయణరెడ్డి అన్నారు. ఇంజినీరింగ్, ఉపాధ్యాయ కొలువులు సాధించిన 9 మంది ఉద్యోగులను, రిటైర్డ్ అయిన ముగ్గురు ఉద్యోగులను ఆదివారం జిల్లా కేంద్రంలోని రెడ్డిసేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వృత్తికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తే జీవితంలో ఎనలేని సంతృప్తి ఉంటుందన్నారు. బీటెక్ విద్యార్థిని వైష్ణవికి సేవా సమితి నుంచి రూ.10వేల స్కాలర్‌షిప్ అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు శేఖరెడ్డి, వెంకట్‌రెడ్డి, రెడ్డి సేవాసమితి ప్రతినిధులు మేఘారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు



పంట పొలంలో పక్కకు ఒరిగి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం

పాన్‌గల్: మండలంలోని రాయినిపల్లి గ్రామ సమీపంలో వ్యవసాయ పొలంలో విద్యుత్ స్తంభాలు ఒక పక్కకు ఒరిగి ప్రమాదకరంగా మారాయని రైతులు వాపోతున్నారు. పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరగడంతో విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలు, కిందకు వేలాడుతున్న వైర్లను సరిచేసి ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

బాధితుడిని పరామర్శించిన మాజీ మంత్రి



పాన్‌గల్: మండలంలోని కొత్తపేటకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు సింగిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఇటీవల గుండెపోటుకు గురై చికిత్స చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకొని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదివారం బాధితుడిని పరామర్శించారు. ఆయన వెంట కౌన్సిలర్ వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, గౌడనాయక్, పెద్దముక్కలరవి, వెంకటయ్య, రాజేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



పాన్‌గల్: మండలంలోని మల్లాయిపల్లికి చెందిన బిల్లా శేఖర్‌రెడ్డి కుటుంబానికి గ్రామ రెడ్డి మిత్ర బృందం, శ్రేయోభిలాషులు జమ చేసిన రూ.45 వేల ఆర్థిక సాయం అందజేశారు. శేఖర్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఈనెల 10న మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు రెడ్డి మిత్ర బృందం, శ్రేయోభిలాషులు నగదు జమ చేసి బాధిత కుటుంబానికి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ రెడ్డి మిత్రబృందం, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

గౌడ సంఘం మండల కమిటీ ఎన్నిక

వనపర్తి రూరల్: పెబ్బేరు పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాల్లో జిల్లా అధ్యక్షులు పలుస శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షులు కె రాజశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో గౌడ సంఘం మండల నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా ఎం శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జి రాఘవేందర్‌గౌడ్, ఉపాధ్యక్షులు రమేష్‌గౌడ్, ఉమేష్‌గౌడ్, కార్యదర్శి జి బాలరాం గౌడ్, ప్రభాకర్‌గౌడ్, రాజు గౌడ్, కోశాధికారి రంగస్వామిగౌడ్, మండల గౌడ యువజన సంఘం అధ్యక్షులుగా అలవాల సాయితేజగౌడ్, ఉపాధ్యక్షులు భరత్‌గౌడ్, రాఖేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎం నవీన్‌గౌడ్, కార్యదర్శి శివకుమార్‌గౌడ్, కార్య నిర్వాహణ అధ్యక్షులు జి నరసింహగౌడ్, నెలికొండ మోహన్ గౌడ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అక్కి శ్రీనువాస్‌గౌడ్, వినోద్‌గౌడ్, రామన్‌గౌడ్, సురేందర్‌గౌడ్, బస్వరాజుగౌడ్, మోహన్‌గౌడ్, వెంకటన్నగౌడ్, వెంకటయ్యగౌడ్, రవీందర్‌గౌడ్, శేఖర్‌గౌడ్, వేణుగౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



పాన్‌గల్‌లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పాన్‌గల్: రైతులకు వానాకాలం సీజన్ రైతు భరోసా డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు గుణపాఠం చెబుతారని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, నాయకులు అభిలాష్‌రావు అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి రైతు భరోసాపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ పాన్‌గల్ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఎన్నికల సమయంలో రైతులకు, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుల్లో ప్రభుత్వం విఫలమైందన్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌నాయక్, వెంకటయ్యనాయుడు, వీరసాగర్ పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు ప్రారంభం

సాక్షి ఎఫెక్ట్..



కొత్తపల్లిలో రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించిన అధికారులు

మదనాపురం: మండలంలోని కొత్తపల్లిలో 'గుంతలమయమైన రోడ్డు' అనే శీర్షికతో సాక్షిలో ఈనెల 16న ప్రచురితం కావడంతో ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. ప్రధాన రోడ్డు గుంతలు లేకుండా శాశ్వతంగా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు మరమ్మతు పనులు ప్రారంభించారు. దీంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

హైదరాబాద్ తరలిన ఏఈఓలు



హైదరాబాద్‌లో ఆత్మీయ సమ్మేళనానికి వెళ్తున్న కొత్తకోట డివిజన్ ఏఈఓలు

కొత్తకోట రూరల్: రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విస్తరణ అధికారు(ఏఈఓ)లతో బలవంతంగా డిజిటల్ క్రాప్ సర్వే చేయించడాన్ని నిరసిస్తూ ఆదివారం ఉమ్మడి మండలంలోని ఏఈఓలు హైదరాబాద్‌లోని షామీర్‌పేటలో ఏఈఓల ఆత్మీయ సమ్మేళనానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు ఏఈఓలు మాట్లాడుతూ ఇప్పటికే 49రకాల విధులను ఎటువంటి సహాయకులు లేకుండా నిర్వహిస్తూ పనిభారంతో సతమతమవుతున్నామన్నారు. డిజిటల్ క్రాప్ సర్వేకి ఇతర రాష్ట్రాల్లో చేపడుతున్నట్లు ఇక్కడ కూడా గ్రామాల్లోని నిరుద్యోగులతో, లేదా గ్రామ స్థాయిలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లతో చేయించాలన్నారు. ఏఈఓలతో ఈ సర్వే చేయించాలన్న ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, యుగంధర్, శ్రీనివాసులు, నందకిషోర్, జితేందర్, చెన్నరాయుడు, సంతోష్, మల్లేష్, శివ తదితరులు ఉన్నారు.

సెలవురోజు తరగతులా?

- యాజమాన్యంపై ఎంఈఓ ఆగ్రహం



పాఠశాల నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎంఈఓ మద్దిలేటి

వనపర్తిటౌన్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం పాఠశాలను నడిపించడం ఏంటని ఎంఈఓ మద్దిలేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని చందాపూర్ రోడ్డులోని నారాయణ పాఠశాల నిర్వాహకులు సెలవు రోజు స్కూల్ నడుపుతున్నారని సమాచారం రావడంతో ఎంఈఓ మద్దిలేటి తనిఖీ చేశారు. అన్ని తరగతులు కొనసాగుతుండడంతో పాఠశాల యాజమాన్యంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాల నిర్వహించాని, లేదంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల అందరిని ఇళ్లకు పంపించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ నారాయణ పాఠశాల సెలవు రోజు కూడా కొనసాగిస్తున్నారని సమాచారం వచ్చిందని, విద్యార్థి సంఘాలు పక్కా సమాచారం ఇవ్వడంతో తనిఖీ చేసినట్లు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కొత్తకోట కలిసిన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

కొత్తకోట: కొత్తకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1976–77లో 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. నాడు పాఠాలు చెప్పిన గురువు గోపాల్‌రెడ్డికి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భీమా ప్రభాకర్, అనంత శ్యామ్‌సుందర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, వెంకటేష్, బాలస్వామిరెడ్డి, తదితరులు ఉన్నారు.

హిందీ ఉపాధ్యాయుడికి సన్మానం



హైదరాబాద్‌లో ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎంఎస్ విజయ్‌కుమార్

ఖిల్లాఘనపురం: మండలంలోని మామిడిమాడ ఉన్నత పాఠశాలలో సీనియర్ హిందీ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న ఎంఎస్ విజయ్ కుమార్‌ను ఇదాబె అదబె ఇస్లామిక్ హింద్ తెలంగాణ తరుపున ఘనంగా సన్మానించారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని నందమూరి తారకరామారావు కళామందిరం నాంపల్లి, హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన రాసిన కవిత్వానికి సన్మానం, ప్రశంసాపత్రం అందజేశారు. ఇదాబె అదబె ఇస్లామిక్ హింద్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో పరిపూర్ణ మానవుడు మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనేఅంశం పై నిర్వహించిన కవి సమ్మేళనంలో ఉపాధ్యాయుడు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అంశం పై చక్కని కవిత్వం రాసి వినిపించినందుకు సంస్థ వారు ఆయనను శాలువాతో సన్మానించి, ప్రశంసా పత్రం అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఖాలిద్ ముబషీర్, జమాతే ఇస్లామి హిందూ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి. మాజీ వైస్ చైర్మన్ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, సాధనాల వెంకటస్వామి నాయుడు, సినీ గేయ రచయితలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలకు ఎంపికైన కరాటే విద్యార్థులతో సీనియర్ కరాటే మాస్టర్స్

కొత్తకోట రూరల్: మహబూబ్‌నగర్‌లో ఈనెల 19న నిర్వహించిన ఎస్‌జీఎఫ్ పోటీల్లో కొత్తకోటకు చెందిన గాడ్స్ ఆన్ వారియర్స్ షోటోఖాన్ కరాటే అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలకు ఎంపికైనట్టు గాడ్స్ ఆన్ వారియర్స్ షోటోఖాన్ కరాటే అకాడమి క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. ఈ పోటీలను అండర్-14, 17 విభాగాల్లో నిర్వహించగా మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నారాయణపేట, వనపర్తి జిల్లాకు చెందిన దాదాపు 200మంది విద్యార్థులు పాల్గొన్నట్టు ఆయన తెలిపారు. అండర్-14లో హర్షవర్ధన్, అండర్-17లో అబ్దుల్ రహమాన్‌లు ఎంపికయ్యారని, నవంబర్ 2న సంగారెడ్డిలో రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను సీనియర్ కరాటే మాస్టర్స్ జహంగీర్, పాషాఖాద్రి, కృష్ణయ్య, తాజొద్దీన్, శంకర్‌నాయక్, రవినాయక్, ఇలియాస్, విజయ్‌కుమార్, హరీష్‌యాదవ్, ఇంతియాజ్, పరమేష్, శివరాజ్, కురుమూర్తి అభినందించారు.